తెలంగాణ ప్రభుత్వం

కలెక్టర్ కార్యాలయము, కామారెడ్డి జిల్లా

దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల ప్రకటన

తేది: 23-11-2026

కామారెడ్డి జిల్లాలోని వివిధ శాఖలలో దివ్యాంగులకు రిజర్వు చేయబడిన బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి

నియామక ప్రకటన .2026

దివ్యాంగుల బ్యాక్ లాగ్ గ్రూప్-IV కాని ఉద్యోగాల పరిమిత నియామకపు కొరకు దిగువ అనుబంధంలో ఇవ్వబడిన నిర్ణీత ప్రొఫార్మాలో అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.అభ్యర్థులు ఈ ప్రకటన ప్రచురించిన **తేది: 25.11.2026 నుండి 11.12.2026** లోగ దరఖాస్తులను జిల్లా సంక్షేమ ఆధికారి మహిళలు,పిలలు వికలాంగులు మరియు వయోవృద్ధుల శాఖ రూమ్ నెంబర్ 31 నందు సమర్పించగలరు.

గ్రూప్ IV-కాని ఉద్యోగ ఖాళీల వివరాలు :

క్రమ సంఖ్య	ఉద్యోగము పేరు	ఖాళీల సంఖ్య	కేటాగిరి				అర్హత
			అందులు	బధిరులు	శారీరక దివ్యాంగులు	మానసికబహుళ / దివ్యాంగులు	
01	ఆఫీస్ సబార్డినేట్	02	02	0	0	0	7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి
02	కుక్	01	01	0	0	0	చదవడం , వ్రాయడం వచ్చి ఉండాలి 5(వ తరగతి వరకు)
03	కామాటి	02	02	0	0	0	
04	వాచ్ మెన్	01	01	0	02	0	
మొత్తము		06	06	0	0	0	

దరఖాస్తుదారులకు ముఖ్యమైన సూచనలు మరియు నిబంధనలు:

1. వయోపరిమితి: తేదీ 01-07-2026 నాటికి, G.O.Ms.No.86, తేదీ 18-05-2026. GAD (Ser-B)Department మరియు G.O.Ms.No.51, తేదీ 10-11-2021, Department for WCD&SC (Sch.II) ప్రకారం అభ్యర్థులకు కనీస వయస్సు 18 సంవత్సరాలు నిండి ఉండాలి గరిష్ఠ వయస్సు 54 సంవత్సరాలకు మించరాదు .
2. అంగవైకల్య ధృవీకరణ పత్రం: G.O.Ms.No.31, Women Development & Child Welfare (DW) Department, తేదీ:01.12.2009 ప్రకారం సదరం సర్టిఫికేట్ నందు కనీసం 40% అంగవైకల్యంను ధృవీకరించే సర్టిఫికేట్‌ను దరఖాస్తుతో జతపరచాలి. మెరిట్ సమానంగా ఉన్న సందర్భంలో అధిక శాతం అంగవైకల్యం కలిగిన అభ్యర్థలకు G.O.Ms.No.56 WDCW&DW Dept., Dt.02.12.2002 ప్రకారం అధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుంది మరియు దివ్యాంగత్వం కూడా సమానంగ ఉన్న సందర్భంలో అధిక వయస్సుకు ప్రాధాన్యత ఇవ్వబడును.

3.ధ్రువపత్రాలు మరియు ఫోటోగ్రాఫ్ ల సమర్పణ:అభ్యర్థులు తమ విద్యార్హత ధ్రువపత్రాలు,జనన తేది నిర్ధారణకు సంబంధించిన ధృవపత్రాలు (SSC సర్టిపికేట్,జనన ధ్రువికరణ పత్రం,ఆదార్ కార్డు,ఇతరములు) మరియు ఎంప్లాయ్‌మెంట్ కార్డు జిరాక్స్ ప్రతులను గెజిటెడ్ అధికారి ద్వారా అటెస్టేషన్ చేయించి దరఖాస్తుతో జతపరచాలి.అటెస్టేషన్ చేయని ధృవపత్రాల ప్రతులు స్వీకరించబడవు . అలాగే. ఇటీవల తీసుకున్న రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్‌లను జతపరచాలి.దరఖాస్తు ముందు భాగం లో ఒక ఫోటోగ్రాఫ్ ను అతికించి అభ్యర్థి తన సంతకాన్ని ఫోటోగ్రాఫ్ పై ఇంకు పెనుతో సంతకం చేయాలి.మరొక ఫోటో ను దరఖాస్తుకు పిన్ చేయాలి.దరఖాస్తు లో అభ్యర్థి తన సెల్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలి.

4. స్థానికత మరియు విద్యార్హత ధృవపత్రాలు అభ్యర్థులు :1వ తరగతి నుండి 7వ తరగతి వరకు ఎదేని (4)సంవత్సరములు వరుసగకామారెడ్డి జిల్లా నందు చదివి ఉండవలెను మరియు సంబంధిత ధృవీకరణ పత్రము సమర్పించాలి.

అదేవిధంగా. దరఖాస్తు చేసుకునే పోస్టుకు నిర్దేశించిన విద్యార్హతలకు సంబంధించిన స్టడీ సర్టిఫికేట్ మరియు మార్కుల మెమోని తప్పనిసరిగా జతపరచాలి పై ధృవపత్రాలలో ఏవైనా . .సమర్పించని పక్షంలో సంబంధిత దరఖాస్తు తిరస్కరించబడుతుంది.

5. వైకల్య కేటగిరీ వారీగా అర్హత: ప్రతి పోస్టుకు కేటాయించిన నిర్దిష్ట వైకల్య కేటగిరీకి చెందిన అభ్యర్థులు మాత్రమే సంబంధిత పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి.ఇతర కేటగిరిలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నచో అట్టి దరఖాస్తులు తిరస్కరించబడతాయి.

6.పోస్టులకు విడివిడిగా దరఖాస్తులు:అభ్యర్థులు తమ అర్హతలను బట్టి దరఖాస్తు చేసుకునే ప్రతి పోస్టుకు ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు ఒకే దరఖాస్తు సమర్పించిన అందులో మొదట పేర్కొన్న పోస్టుకు మాత్రమే ఆ దరఖాస్తును పరిశీలించడం జరుగుతుంది.కావున విడివిడిగా ప్రతి పోస్ట్ కు దరఖాస్తు సమర్పించాలి .

I. దరఖాస్తుల సమర్పణ విధానం:

i) పోస్టు ద్వారా దరఖాస్తును చేసుకునే అభ్యర్థులు పూర్తిచేసిన దరఖాస్తులను సీల్డ్ కవరులో ఉంచి, కవరు పైభాగంలో దరఖాస్తు చేసుకునే పోస్టు పేరును స్పష్టంగా పేర్కొని, జిల్లా సంక్షేమ ఆధికారి మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయో వృద్ధుల శాఖ, రూమ్ నెం.31, కలెక్టర్ కార్యాలయము, కామారెడ్డి గారికి నిర్ణీత గడువులోగా రిజిస్టర్డ్ పోస్టు చేయాలి. గడువు ముగిసిన తరువాత రిజిస్టర్డ్ పోస్టు లో వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు.

ii) నేరుగా దరఖాస్తును చేసుకునే అభ్యర్థులు పూర్తిచేసిన దరఖాస్తులను సీల్డ్ కవరులో ఉంచి, కవరు పైభాగంలో దరఖాస్తు చేసుకునే పోస్టు పేరును స్పష్టంగా పేర్కొని, జిల్లా సంక్షేమ ఆధికారి మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయో వృద్ధుల శాఖ, రూమ్ నెం.31, కలెక్టర్ కార్యాలయము, కామారెడ్డి నందు నిర్ణీత గడువులోగా సమర్పించాలి.అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు తిరస్కరించబడును. అట్టి దరఖాస్తులపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు.

8. అభ్యర్థి చిరునామాలో మార్పు ఉన్నగాని లేదా తపాల శాఖ వారి ఆలస్యమునకుగాని శాఖాపరంగా ఎటువంటి బాధ్యత వహించబడదు.

9. ఏ కారణము తెలపకుండానే పోస్టుల భర్తీ ప్రక్రియను నిలిపుదల చేయుటకు లేదా రద్దు చేయుటకు సర్వ అధికారములు జిల్లా కలెక్టర్ గారికి కలవు.

10. పోస్టుల ఖాళీల వివరములు పరిస్థితులను బట్టి తెలియజేసిన ఖాళీల సంఖ్య పెరగవచ్చు లేదా తగ్గవచ్చును.

గమనిక: ప్రత్యేక పాఠశాలల్లో విద్యనభ్యసించిన అంధులు మరియు బధిరులైన అభ్యర్థులు స్థానికతను నిర్ధారించుకోవడానికి G.O.Ms.No.104, GAD Department, తేదీ ప్రకారం 2000-03-24, సంబంధిత స్టడీ సర్టిఫికేట్‌లతో పాటు వారి తల్లిదండ్రుల నివాస ధృవీకరణ పత్రాలను తప్పనిసరిగా దరఖాస్తుతో జతపరచాలి . అట్టి ద్రువపత్రాలను సమర్పించని అభ్యర్థులను స్థానికేతర అభ్యర్థులుగా పరిగణించడం జరుగుతుంది.

గ్రూప్-IV కాని ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ విధానము:

క్రమ సంఖ్య (01) ఉద్యోగాలకు -:

సంబంధిత ఉద్యోగామునకు ఉద్దేశించబడిన విద్యార్హత లో పొందిన మార్కులు -80

అంగవైకల్య శాతం –10 మార్కులు

వయస్సు -10 మార్కులు

మొత్తం -100 మార్కులు

క్రమ సంఖ్య (2) నుండి (04) వరకు గల ఉద్యోగాలకు :-

అంగవైకల్య శాతం –10 మార్కులు

వయస్సు -10 మార్కులు

మొత్తం -20మార్కులు

దరఖాస్తు ఫారం మరియు ఇతర వివరములకు https://kamareddy.telangana.gov.in/. వెబ్‌సైట్ నందు దరఖాస్తు ఫారం మరియు లభించును.

జిల్లా కలెక్టర్ తరపున

B కామారెడ్డి జిల్లా